సూర్య
నేటి దినపత్రిక
17వ
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,27 జూలై 2024



# కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు

– మామూళ్ల మత్తులో రెవెన్యూ అధికారులు



**ఎటపాక, మేజర్‌న్యూస్ :** భూ కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. రెవెన్యూ అధికారుల తీరుతో ప్రభుత్వ భూములు కర్పూరంలా కరిగిపోతున్నాయి. ఎక్కడ ఖాళీ కనిపిస్తే అక్కడ పాగా వేస్తున్నారు. పెద్ద పెద్ద చెట్లను, గుట్లను యంత్రాల సహాయంతో తొలగించి,ఆభూమి మాది అనిపించుకోవడం కోసంజామాయిల్ మొక్కలను నాటుతున్నారు. అడిగిన వారిపై దాడికి పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతకాలం తర్వాత రెవెన్యూ అధికారుల సాయంతో ముందు అనువభదారుల కాలంలో పేరు నమోదు చేసి, అనంతరం వారి పేరుతో పట్టాలు చేపించుకుంటున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామపంచాయతీ పరిధిలో గల గోగుబాక గ్రామంలో కొంతమంది భూ కబ్జాదారులు సుమారు 26 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, ఆ భూమిలో వున్నా పెద్ద చెట్లను యంత్రాల సహాయంతో తొలగించి, ఆ భూమిలో ఏకంగా జామాయిల్ మొక్కలు నాటారు. అడిగిన వారిపై దౌర్జన్యానికి పాల్పడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇట్టి విషయాన్ని రెవెన్యూ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు స్పందించి లేదు అని, ఇదంతా రెవెన్యూ శాఖ అధికారుల అండదండలతోనే జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి రెవెన్యూ భూమిని కబ్జా చేసినవారిని కఠినంగా శిక్షించాలని, ఆ భూమిని వారి నుంచి స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రెవిన్యూ అవినీతి - జగనన్న కాలనీ కబ్జా

– ఇప్పటికీ వైసిపి నేతలతో అంటకాగుతున్న అధికారులు



**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** వైసిపి ప్రభుత్వం దిగిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు దాటిపోయింది. అయితే ఇప్పటికీ రెవిన్యూ అధికారులు వైసిపి నేతలతో అంటగాగుతున్నారు. వారితో కలిసి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. వివరాల్లోకి వెళితే...

కాకినాడ నగరంలో నివసించే లబ్ధిదారులకు అప్పటి ప్రభుత్వం నగరంలో స్థలాలు లేవంటూ పెదపూడి మండలం ఏపీ త్రయం, తాళ్ళరేవు మండలం చొల్లంగి, యు.కొత్తపల్లి మండలం కొమరగిరి ప్రాంతాలలో భారీగా ఇళ్లస్థలాలు ఇచ్చింది. కొమరగిరిలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. కాగా ఏపీ త్రయానికి సంబంధించి ఒక మాజీ కార్పొరేటర్ ఇళ్లస్థలాల నిర్మాణం కాంట్రాక్టును తీసుకున్నారు.అయితే ఈ ఇళ్లు నాసిరకంగా నిర్మించారంటూ లబ్ధిదారులు వాపోతున్నారు. వైసీపీ నాయకుడు కావడంతో అధికారులు పెదవి విప్పలేదు. కొందరు హౌసింగ్ అధికారులకు భారీ ఎత్తున మామూళ్ళు అందాయని ఆరోపణలు వచ్చాయి. ఇదిలా ఉంటే అక్కడ స్థలాలు చాలావరకు ఖాళీగానే ఉన్నాయి. వాటిని వైసిపి నాయకుల అండదండలతో కొందరు కబ్జా చేస్తున్నారు. దాదాపు అర సెంటు స్థలాన్ని కబ్జా చేసి ఓ బెల్ట్ షాపు పెట్టేందుకు ఏర్పాట్లు కూడా చేసేశారు. అలాగే ఇక్కడ ఉన్న డ్రైనేజీ స్థలాన్ని ఖాళీ చేసి సదరు మాజీ కార్పొరేటర్ అనుచరులు పెద్ద భవంతి కడుతున్నారు. పునాదులు కూడా తీసేసారు. ఈ కబ్జా పనులు కూడా వైసిపి నాయకుల అజమయిషీలోనే జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇక్కడ నాసిరకంగా నిర్మాణాలు జరుగుతున్నాయంటూ హౌసింగ్ పీడీకి ఫిర్యాదు చేసినా తమకు సంబంధం లేదంటూ ఆయన చేతులెత్తేసారు. అదే విధంగా రెవిన్యూ అధికారులు తమకు సంబంధం లేదని తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇళ్ల స్థలాలు ఇచ్చింది పెదపూడి మండల రెవెన్యూ అధికారులు. ఈ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ ఏళ్ల తరబడి పనిచేయడంతో ఆయన చెప్పిందే వేదంగా నడుస్తోందని వీఆర్వోలు వెల్లడిస్తున్నారు. మొత్తం మీద కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా వైసీపీ నాయకుల అండదండలతో జగనన్న కాలనీలో పెద్ద ఎత్తున స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి దీనిపై దృష్టి సారించి ఎంతమందికి స్థలాలు ఇచ్చారు, ఎన్ని ఖాళీ స్థలాలు ఉన్నాయి, ఎవరెవరికి రికార్డుల్లో నమోదు చేయకుండా పొజిషన్ సర్టిఫికేట్ లు ఇచ్చారు, ఎవరెవరు కబ్జా చేసారు, అదేవిధంగా ఇళ్ల స్థలాల్లో నిర్మాణాలకు కాంట్రాక్ట్ ఎంత తీసుకున్నారు, ఎలాంటి మెటీరియల్ వాడారు తదితర అంశాలపై విచారణ జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

# భారత వీరజవాన్ల త్యాగం మరువలేనిది

– డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు




**కాకినాడ,మేజర్‌న్యూస్ :**భరతమాత తలపై మెరిసే మంచు కిరీటమైన కాశ్మీర్ కోసం కయ్యానికి కాలుదువ్విన పాకిస్తాన్‌నుఓడించి భరత మాత సిగలో గులాబిలై వికసించిన అమర వీర జవాన్లకు నివాళులు అర్పించే కార్గిల్ విజయ్ దివస్ ను కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఇ.వి.ఎల్. నాయుడు తెలియజేశారు. భరత మాత చిత్రపటానికి పూలమాలలు అర్పించి డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆపరేషన్ విజయ్ విజయానికి 25 వసంతాలు అని, 1999వ సంవత్సరంలో కాశ్మీర్లోని సియాచిన్ ప్రాంతాన్ని ఆక్రమించ డానికిపాకిస్థాన్ ప్రయత్నించగా ఆ ప్రయత్నాన్ని తిప్పికొట్టి భారత్ తమ భూభాగాన్ని చేజిక్కించుకుంది. ఆపరేషన్ విజయ్‌గా పిలువబడి 60 రోజులపాటు జరిగిన ఈ యుద్ధంలో ఎంతోమంది వీరజవాన్లను కోల్పోయి ఇదేరోజున విజయం సాధించామని తెలిపారు.భారత వీర జవాన్ల త్యాగం మరువలేనిదని, మీత్యాగం వృధాకాదని అన్నారు. విద్యార్థులు జైజవాన్ జైకిసాన్ అని నినాధాలు చేశారు. అనంతరం దేశభక్తి గేయాల పోటీలో విజేతలకు బహుమతులు అందించారు.

ఈ కార్యక్ర మంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారా యణ, క్యాంపస్‌ఇంచార్జ్‌మూర్తి ,ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, గౌరీప్రియ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్‌లో ఎంతో ప్రయోజనం




**అంబాజీపేట,మేజర్‌న్యూస్:**విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్‌లో ఎంతో ప్రయోజనం ఉంటుందని ఎస్సై కె.చిరంజీవి అన్నారు. ఇటీవల కాకినాడలో తైక్వాండో ఉమ్మడి జిల్లా పోటీలో మెడల్స్ సాధించిన క్రీడాకారులను అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ క్రీడాప్రాంగణంలో శుక్రవారం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పట్టుదలతో కఠినమైన సాధన చేస్తూ క్రీడపై దృష్టి సారిస్తే ఏ పోటీల్లోనైనా పతకాలు సాధించవచ్చని అన్నారు. వచ్చే నెల 2 నుంచి 4వ తేదీల్లో నిర్వహించే రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు వెళ్లే విద్యార్థులను అభినందనలు తెలిపారు. అనంతరం మెడల్స్ సాధించిన క్రీడాకారులను సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ కోచ్ పితాని త్రిమూర్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గ్రామాలలో శానిటేషన్ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వ్యాధులు ప్రభల కుండా పారిశుద్ధ్య పనులు క్రమం తప్పకుండా చేయాలని నిర్లక్ష్యం వహించవద్దని ఎంపీడీఓ జి.సరోవర్ అన్నారు. తొండవరం శివారు రజకపేట, మాచవరంలో జరుగుతున్న శానిటేషన్ పనులను శుక్రవారం ఎంపీడీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల వద్ద ఎక్కడ వర్షపు నీరు ఉన్న తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే దోమలు విపరీతంగా పెరిగి జ్వరాలు బారిన పడతారని ప్రజలకు వివరించారు. గ్రామంలో ప్రతీ చోట శానిటేషన్ చేయాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ పేరాబత్తుల రామలింగరాజు (దొరబాబు). ఈఓపీఆర్డీ బి.మమత, జి.వి.వి.కె.కుమార్,వి.లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

# సిఎంను కలిసిన నులుకుర్తి



**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** ముఖ్యమంత్రి చంద్రబాబును కాకినాడ రూరల్ మాజీ జెడ్పీటీసీ, రూరల్ టీడీపీ ఎన్నికల కన్వీనర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంగళగిరి లోని సిఎం కార్యాలయంలో ఆయన చంద్రబాబుని కలిసి ఎన్నికల్లో తాను చేసిన కృషిని వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుత పార్టీ పరిస్థితులు, పార్టీ బలోపేతం కోసం తీసుకుంటున్న చర్యలపై ముఖ్యమంత్రి వివరించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడికి త్వరలో జరిగే పోస్టుల భర్తీలో సముచిత ప్రాధాన్యత కల్పిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని నులుకుర్తి తెలిపారు. తాను ఎన్నికలలో జనసేన, టీడీపీ పార్టీల కూటమికి చెందిన అభ్యర్థుల గెలుపు కోసం కాకినాడ రూరల్, రామచంద్రపురం నియోజకవర్గాల్లో ప్రచారం చేశానన్నారు. బీసీ సామాజికవర్గానికి చెందినవాడిగా తమ సామాజికవర్గాల అందర్నీ అవినీతి వైసీపీకు ఓటు వేయవద్దంటూ ప్రచారం చేశానన్నారు. ఆ ఓట్లన్నీ కూటమికి వేసేలా ఎనలేని పాత్రను పోషించానన్నారు.

# రెవిన్యూ రికార్డుల భద్రతపై పటిష్టమైన చర్యలు తీసుకోండి

– జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రెవెన్యూ రికార్డుల భద్రతపై పటిష్టమైన చర్యలు గై కొనాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఆమె సమావేశం నిర్వహించి రెవెన్యూ రికార్డుల భద్రత, వివిధ రకాల ధ్రువపత్రాలు పెండింగ్ అంశాలు, మ్యూటేషన్సు పెండింగ్ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాల యంలో రెవెన్యూ రికార్డులు అగ్నికి ఆహుతి అయన అనుమానాస్పద సంఘటన నేపథ్యంలో రెవెన్యూ రికార్డుల భద్రతపై మరింత పటిష్టంగా వ్యవహరించాలని సూచించింద న్నారు. 24/7 సమయం రెవిన్యూ రికార్డుల భద్రతపై జరభద్రం వహించాలని సూచించారు. అన్ని రకాల ధ్రువపత్రాలు పెండింగ్ లేకుండా జారి చేయాలని ఆదేశిం చారు. మ్యూటేషన్లు పెండింగ్ లేకుండా అన్నింటినీ పరిష్కరిం చాలని ఆదేశించారు. రెవిన్యూ రికార్డుల భద్రతపై పోలీసు యంత్రాంగం సహకారం కోరాలన్నారు. సాంకేతిక అంశాలలో సమస్యలు ఉత్పన్నమైనట్లయితే వాటిని ఉన్నతస్థాయి అధికారులకు నివేదించి పరిష్కార మార్గాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎస్.సుధా సాగర్, ఐదు మండలాల తాసిల్దార్లు, మండల సూపరింటెండెంట్లు, మండల సర్వేయర్లు, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై గొడ్డలితో దాడి - ఇద్దరిపై కేసు నమోదు





**గొల్లప్రోలు,మేజర్‌న్యూస్ :** పాత గొడవలను పురస్కరించుకొని వివాహిత మహిళపై ఒక వ్యక్తి గొడ్డలితో దాడికి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గొల్లప్రోలు నగర పంచాయతీకి చెందిన నేకూరి రాజ్యలక్ష్మిపై, గొల్లప్రోలుకు చెందిన రాజేష్ అనేవ్యక్తి గొడ్డలితో విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు.ఈదాడిలో రాజ్యలక్ష్మి తీవ్రంగా గాయపడడంతో ఆమెను ఆసుపత్రికి తరలించారు. వేమగిరి రాజేష్, రాజ్యలక్ష్మి కుటుంబాలు పక్క పక్కనే నివాసం ఉంటున్నాయి. ఈరిరువురి కుటుంబాల మధ్య గడిచిన కొంతకాలంగా ఇంటి సరిహద్దు వివాదం నెలకొంది. రాజ్యలక్ష్మి స్థలంలో రాజేష్‌కు చెందిన గోడ కొంచెం వెళ్లినట్లు పెద్ద మనుషులు గోడ తొలగించమని చెప్పినా రాజేష్ పట్టించుకోకపోవడంతో రెండు కుటుంబాల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం కిరాణా షాపు వద్దకు వెళ్లిన రాజ్యలక్ష్మిని చూసి రాజేష్ తిట్టుకోవడం ప్రారంభించాడు. అయినప్పటికీ రాజ్యలక్ష్మి షాపు వద్ద నుండి వెళ్లిపోతూ కొంచెం దూరం వెళ్ళిన తర్వాత వెనక్కి తిరిగి చూసింది. దీంతో ఆగ్రహించిన రాజేష్ గొడ్డలితో రాజ్యలక్ష్మి ఇంట్లోకి వెళ్లి గొడ్డలితో ఇష్టానుసారంగా నరకడంతో రాజ్యలక్ష్మి త్రీవంగా గాయపడింది. తల, దవడ, భుజంపైన గొడ్డలితో దారుణంగా నరకడంతో తీవ్ర రక్తస్రావం అయ్యి అపస్మాస్థితిలోకి వెళ్ళింది. తీవ్రంగా గాయపడిన ఆమెను 108 వాహనంలో పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గొల్లప్రోలు ఎస్ఐ జాన్ బాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

– అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే శిరీష దేవి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గత కొద్దిరోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు, గోదావరి వరదలతో గిరిజన ప్రాంతం పరిధిలోని ప్రజలు, ముఖ్యంగా ముంపు మండలాల పరిధిలోని గ్రామాల్లో నిర్వాసితులు నానా ఇబ్బందులు పడుతున్నారని రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చారు. శుక్రవారం రాష్ట్ర శాసనసభలో స్పీకర్ ఇచ్చిన అవకాశం మేరకు ఎమ్మెల్యే శిరీష దేవి గిరిజన ప్రాంతం సమస్యలపై మాట్లాడారు. రాష్ట్రంలో 11 గిరిజన మండలాలతో రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం విస్తరించి ఉందని, గిరిజన ప్రాంతంలో అనేక సమస్యలతో గిరిజన, గిరిజనేతర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే శిరీష దేవి పేర్కొన్నారు. రంపచోడవరం నియోజకవర్గం 11 మండలాలకు చెందిన ప్రజానీకం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ప్రభుత్వం స్పందించి సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గం పరిధిలోని అన్ని గిరిజన మండలాలను స్వయంగా పరిశీలించిన తాను ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై శాసనసభలో (అసెంబ్లీ) తనకు వచ్చిన తక్కువ సమయంలోనే ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకు వస్తున్నానని ఎమ్మెల్యే శిరీష దేవి తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు వరదలు కారణంగా గోదావరి, శబరి నదులు పొంగడం వల్ల ఏటపాక, విఆర్ పురం, కూనవరం, చింతూరు మండలాల పరిధిలోని సుమారు 135 గిరిజన గ్రామాల్లో 35వేల కుటుంబాలు ముంపు బారినపడి సహాయం కోసం ఎదురు చూస్తున్నారని శాసనసభలో వివరించారు. అలాగే దేవీపట్నం మండలం పరిధిలో కొన్ని గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే శిరీష దేవి తెలిపారు. ముంపు గ్రామాల్లో ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తిగా అందలేదని, పునరావాస కాలనీ లలో పనులు పూర్తి కాలేదని, అలాగే 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు పునరావాసం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా గిరిజన ప్రాంతంలో విద్యా వైద్యం,రహదారి సౌకర్యాలు అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా మెగా డిఎస్సీకి సంబంధించి జిఓ-3 సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నా అన్నారు.

# "వికాస" ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన జాబ్‌మేళా

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** "వికాస" ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ సోమవారం "వికాస" కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ"లో "జాబ్‌మేళా" నిర్వహిస్తున్నట్లు ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.లచ్చారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ జాబ్‌మేళాలో ముత్తూట్ ఫిన్ క్రాప్ లిమిటెడ్ కంపెనీలో కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్, బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్, అరబిందో ఫార్మాలో టెక్నిషియన్ &కెమిస్ట్,రాక్మెన్ ఇండస్ట్రీస్ లి.,డిక్సాన్, హొండాయ్మబీస్ కంపెనీల్లో టెక్నిషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. పై ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమో, డిగ్రీ, బి.టెక్ & బి.టెక్ బయోటెక్నాలజీ, ఎం.ఎస్సి మైక్రోబయోలజీ ఉత్తీర్ణులైన 35 సం.లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.12,000/- నుండి రూ. 20,000/- వరకు జీతం + ఇన్సింటివ్స్, భోజనం, వసతి & రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది.ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 29వ తేదీ సోమవారం "వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ" వద్ద ఉదయం9 గంటలకు సర్టిఫికెట్స్ జెరాక్సుతో హాజరుకావలెను. మరిన్నివివరాలకు7799376111,www.vikasajobs.com సంప్రదించాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.లచ్చారావు తెలియజేశారు.

## వక్తృత పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన ఆదిత్య డిగ్రీ విద్యార్థి



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మడ అడవుల ఆవరణ వ్యవస్థ పరిరక్షణ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అటవీ శాఖ నిర్వహించిన వక్తృత్వ పోటీలలో ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి పిరఘు ప్రథమ బహుమతి సాధించినట్లుఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు తెలిపారు. అంతర్జాతీయ మడ అడవులపరిరక్షణ దినోత్సవం కోరింగ అభయారణ్యంలోజరిగింది. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా విచ్చేసిన రామన్ మెగసెసే అవార్డుగ్రహీత డా.రాజేంద్ర సింగ్ చేతుల మీదుగా ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి పి రఘు బంగారు పతకాన్ని, ప్రశంసా పత్రాన్నిఅందుకున్నాడు. ఈసందర్భంగాడాక్టర్‌నాయుడు మాట్లాడుతూ విద్యార్థులుఅన్నిరంగాలలోముందుండాలని, ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు సాంస్కృతిక అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఈ సందర్భంగా రఘును అటవీశాఖ ఉపఅధికారి అనూష తదితర అటవీ అధికారులు, డైరెక్టర్ డాక్టర్ నాయుడు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్చార్జ్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు మరియు అధ్యాపకులు అభినందించారు.

# డబ్బుతో వ్యక్తి పరారీ

– గాలింపు చర్యల్లో పోలీసులు



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** రాజమహేంద్రవరం పట్టణం, మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం ఒక వ్యక్తి ఏటిఎంలలో రెండున్నర కోట్ల రూపాయల డబ్బు డిపాజిట్ చేస్తానని చెప్పిఆడబ్బుతో పారిపోయిన సంఘటన వెలుగు చూసింది. పోలీసులు అతడి కోసం విస్తృత గాలింపు చర్యలు ప్రారంభించారు. రాజమహేంద్రవరం సౌత్‌జోన్ డిఎస్పీ ఈమేరకు ఆ వ్యక్తి ఫొటో విడుదల చేశారు. టోల్ గేట్ల వద్ద తనిఖీలు చేయాలని సూచించారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలోని పెట్రోలియం ఇంజనీరింగ్ & కెమికల్ ఇంజనీరింగ్ విభాగం సెమినార్ హాలు నందు శుక్రవారం జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ సెల్ మరియు యుసిఇకె ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు ప్రతిపాదిత బడ్జెట్, యూత్ సెంట్రిక్, యువత అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం ప్రతిపాదించిన వివిధ పథకాలను వివరించారు. ముఖ్యంగా ఉపాధి ఆధారిత ప్రోత్సాహకం కోసం మూడు పథకాలపై అవగాహన కల్పించారు. ఫస్ట్ టైమర్‌లు, తయారీ రంగంలో ఉపాధి, నైపుణ్య కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు, రుణాలకు ఆర్థిక సహాయం, వర్క్‌ఫోర్స్‌లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడం వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు కె.రమణాజీ, ఎంవిఎస్‌వి.కిరణ్మయి, డా. పి.వీరలక్ష్మి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరదనీట మునిగిన అంతర పంటలు



**అంబాజీపేట,మేజర్‌న్యూస్ :** వైనతేయి గోదావరి ఉధృతంగా ప్రవహించడంతో గ్రామాల్లో ఉండే కౌశికలు పొంగి పొర్లడంతో నందంపూడి, వాకల గరువు, తొండవరం గ్రామాల్లో కొబ్బరి, అరటి, కూర పాదులు నీట మునిగాయి. నందంపూడి బొంతువారిపేటలో ఇళు నీట మునిగాయి. ఇళ్ళ మధ్యకు వరద నీరు చేరి మోకాలి లోతులో ప్రవహి స్తుంది. వాకలగరువులో రజకపేటకు వెళ్లే రహ దారిపై వరద నీరు చేరింది. ఈ మూడు గ్రామాల్లో ఉన్న కొబ్బరి,ఆరటి తోటల్లో వరద నీటితో ముంచెత్తింది.

## డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం, స్వచ్ఛతా వారోత్సవాలు మరియు ఫ్రైడే డ్రై డే కార్యక్రమము





కాకినాడ, మేజర్ న్యూస్ : ఫ్రైడే డ్రై డే కార్యక్రమము సంజయ్ నగర్ యుపిహెచ్‌సి నందు గల దుమ్ములపేట నందు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం మరియు స్వచ్ఛతా వారోత్సవం నిర్వహించడము జరిగినది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సిబ్బంది దుమ్ములపేటలలో పర్యటించి నీటి నిల్వలు ఉండకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పరిసరాల పరిశు భ్రతపై అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరిగి మంచినీటి నందు దోమలు గ్రుడ్లు పెట్టే ప్రదేశాలను గుర్తించి, ఆ నీటిని తొలగించడం జరిగినది. జ్వరం వచ్చినవెంటనే మలేరియా మరియు డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు విధిగా చేయించుకొని పూర్తి చికిత్స తీసికోవలసినదిగా సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా వైద్యాధికారి డా. జె.నరసింహ నాయక్, డిఐవో రత్నకుమార్, డిపివో సురేఖ, డిఎంవో భాస్కరరావు, మరియు ఎస్‌యువో రమేష్ తదితర వైద్య మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ‘వారసత్వ సంపద భవిష్యత్తు కార్యాచరణ’పై అవగాహన సదస్సు







**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం సెనేట్ హాలు నందు జెఎన్‌టియుకె యూనివర్సిటీ మరియు పీపుల్స్ వరల్డ్‌కమీషన్‌ఆన్‌డ్రాట్(కరువు)&ఫ్లడ్ (వరద) (పిడబ్ల్యుసిడిఎఫ్) సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వారసత్వ సంపద భవిష్యత్తు కార్యాచరణ అనే అంశంపైనగర ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు వాటర్ మెన్ ఆఫ్ ఇండియా, రామన్ మెగసెసె అవార్డు గ్రహీత& పద్మభూషణ్ డాక్టర్ రాజేంద్రసింగ్‌ముఖ్యఅతిథిగా విచ్చేయగా విశిష్ట అతిథిగా ఇన్‌ఛార్జి ఉపకలపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ, గౌరవ అతిథులుగా జల్ బిరదరి జాతీయ కన్వీనర్, పర్యావరణవేత్త, సామాజిక కార్యకర్త బొలిశెట్టి సత్యనారాయణ, సంకురాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు & పద్మభూషణ్ డా.ఎస్.చంద్రశేఖర్, పర్యావరణవేత్తలు జెవి.రత్నం, మృత్యుం జయరావులు వేదికనలంకరించారు.

సదస్సుకుచీఫ్ ఇంజనీర్ ప్రొ.వి.శ్రీనివాసులు మరియు పిడబ్ల్యుసిడిఎఫ్ కో-ఆర్డినేటర్ ప్రెసింగి ఆదినారాయణలు అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి డా.రాజేంద్రసింగ్‌మాట్లాడుతూ కాకినాడ నగరంలోని పురాతన సంపదను, పురాతన కట్టడాలను సంరక్షించుకో వాల్సిన ఆవశ్యతక ఎంతైనా ఉందన్నారు. వారసత్వ సంపదలో ప్రకృతి వనరులు, మడ అడవులు,హోప్‌ఐలాండ్,తీరప్రాంతాలన్నీ పర్యావరణం లో భాగం అని, అవి ప్రజల సందప అని పేర్కొన్నారు. నీటి కొరత, నదుల ప్రక్షాళన, నీటి లభ్యతను అంచనా వేయడం, నదీ జలాలు, భూమిలోని నీటిని సంరక్షించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కాకినాడ నగరం వారసత్వ నగరంగా వెలుగొందుతుం దని, ఇక్కడ మూడురకాలవారసత్వ సంపదలు ఉన్నాయని,అవి పురాతన కళాశాలలు, జాతీయవారసత్వ సంపద,మడ అడవులు ఉన్నాయన్నారు.

ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రకృతి మనకు కావాల్సిన ప్రతీ సంపద సమకూరుస్తుందన్నారు. పర్యావరణానికి మనంమంచిచేస్తేమెరుగైనసమాజాభివృద్ధి సాధ్యపడుతుం దన్నారు. జెఎన్‌టియుకె యూనివర్సిటీలో75 సంవత్సరా లు దాటిన అతిపెద్ద వృక్షాలు ఉన్నాయని, వాటిని పరిరక్షించేందుకు ప్రతీ ఏటా పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా యూనివర్సిటీలోని పెద్ద వృక్షాలను సంరక్షించేందుకు తీసుకోవాల్సిన అంశాలపై మరియు నీటి సంరక్షణకు డా.రాజేంద్ర సింగ్ గారి సలహాలు తీసుకుని వాటిని ఆచరణలో పెడతామన్నారు.

డా.ఎస్.చంద్రశేఖర్ మాట్లాడుతూ మడ అడవులలోని ప్రతీ జీవి వారసత్వ సంపదేనన్నారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు, పర్యావరణాన్ని రక్షించేందుకు ప్రస్తుత యువతకు, పిల్లలకు అవగాహన కల్పిస్తే తప్పకుండా మార్పు వస్తుందని,తద్వారా భవిష్యత్తుతరాలకుపర్యావరణం కలుషితం కాకుండా ఉపయోగపడుతుం దన్నారు.బొలిశెట్టి సత్య నారాయణ మాట్లాడుతూ ప్రపంచ మడ అడవులను సంరక్షించుకునేం దుకు గాను ప్రతీ ఏటా జూలై 26వ తేదీన మడ అడవుల సంరక్షణా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. కాకినాడ నగరంలో చాలా వారసత్వ సంపదఉందని,మడఅడవులు,హోప్ ఐలాండ్ వలన కాకినాడ నగరం సంరక్షింపబడుతుం దన్నారు. వారసత్వ మరియు తీర సంపదను మనం కాపాడుకోవాలని సూచించారు. మడ అడవుల వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని, సముద్ర ఉత్పత్తుల ద్వారా అనేక మంది జీవనోపాధి పొందుతున్నారని, భూమి మీద ఏజీవిగాని, చెట్లుగాని అంతరించిపోయినామానవమనుగడఉండదని పర్యావరణ వేత్తలు జెవి.రత్నం, మృత్యుంజయరావులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రెక్టార్ ప్రొ. కె.వి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ. ఎల్.సుమలత, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు,యూనివర్సిటీ అధ్యాపకులు, నగర ప్రజలు, పర్యావరణవేత్తలు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ పురస్కారం -2024కు దరఖాస్తుల ఆహ్వానం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లాలోని రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్, పురపాలక యాజమాన్యాలు మరియు APREIS, APSEREIS, APTWREIS మరియు అన్ని ఇతర యాజమాన్యాలు (ప్రైవేట్ యాజమాన్యం తప్ప) యందు గల ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తూ కనీసం 15 సంవత్సరములు టీచింగ్ అనుభవం గల అన్ని కేటగిరీలకు చెందిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ పురస్కారం 2024 (రాష్ట్రస్థాయిఉత్తమఉపాధ్యాయ 2024)/చీఖీజె అవార్డ్సుకి ఎవజవస్త్ర.శీతీస్త్ర వెబ్ సైట్ నందు ఉంచబడిన నియమ నిభంధనలు అనుసరించి అర్హత గల ఉపాధ్యాయులు వెబ్‌సైట్ నందు ఉంచబడిన అప్లికేషను పూరించి ది. 10.08.2024 లోపు సంబంధిత తనిఖీ అధికారుల ద్వారా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయము, కాకినాడ జిల్లా వారికి సమర్పించవలసినదిగా జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

### ఉప్పాడ కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం సాయంత్రం కాకినాడ జిల్లాలోని ఉప్పాడ కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ పరిసరాలను, భవనమును పరిశీలించినారు. పోలీస్ స్టేషన్‌కు సంబందించిన వివిధ రికార్డులను పరిశీలించి ఉప్పాడ కొత్తపల్లి ఎస్సై కు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి విషయమును రికార్డుల యందు జాగ్రత్తగా నమోదు పరచాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సందర్శించిన సమయంలో ఎస్సై స్వామినాయుడు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది హాజరుగా ఉన్నారు.

### రేషన్‌కార్డు లేని వరద బాధితులకు బియ్యం, నిత్యవసర వస్తువులు పంపిణీ



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం మండలంలో వరద బాధితులకు కొంతమందికి రేషన్ కార్డు లేకపోవడంతో జిల్లా కలెక్టర్ దృష్టికి టిడిపి నాయకులు చలికారి ఉమామహేశ్వరరావు హెచ్ రాము తీసుకురావడంతో వారి వారి అభ్యర్థులను మన్నించి కూనవరం రెవెన్యూ సిబ్బందికి మౌఖిక ఆదేశాలు జారీ చేయడంతో వారు రాష్ట్ర కార్డు లేని వ్యక్తులను గుర్తించి శుక్రవారం నాడు 17 కేజీల బియ్యం నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బాధితులు అధికారులకు కృతజ్ఞతలు తెలియపరిచారు.

### నేడు ఐటీడీఏ నూతన పిఓగా కట్టా సింహాచలం బాధ్యతలు స్వీకారం



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఐటిడిఏ నూతన ప్రాజెక్ట్ అధికారిగా కట్టా సింహాచలం శనివారం బాధ్యతలు స్వీకరిస్తున్నారు. 2019 బ్యాచ్ ఐఏఎస్ (అంధ)అధికారిఅయిన సింహాచలం విజయనగరంజిల్లాలోట్రైనీ కలెక్టర్‌గా పనిచేసిన అనంతరం తొలుత రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా గతంలో పనిచేశారు. అనంతరం సిఆర్‌డిఏలో అడిషనల్ ఆఫీసర్‌గా పనిచేస్తూ బదిలీపై రంపచోడవరం ఐటీడీఏ నూతన ప్రాజెక్ట్ అధికారిగా వచ్చారు. శుక్రవారం రంపచోడవరం మండలం సీతపల్లి మాతృశ్రీ గడి బాపనమ్మ అమ్మవారిని దర్శించుకుని రంపచోడవరం చేరుకున్నారు. శనివారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో నూతన ఐటీడీఏ పీవోగా కట్టా సింహాచలం బాధ్యతలు స్వీకరించ నున్నారని ఐటీడీఏ అధికారి తెలియజేశారు. కాగాఇప్పటివరకు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిగా పనిచేసిన సూరజ్ గనోరే పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీ అయ్యారు.

### రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** శుక్రవారం సాయంత్రం రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులుకి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. ప్రకాష్ బాబు, “రోడ్డు ప్రమాదాల నివారణ” పై అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ బాబు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. అతి వేగం ప్రమాదకరమని తెలిపారు.
నిబంధనలు ఉల్లంఘించి ఎవరు వాహనాలు నడపరాదని హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకుండావాహనాలునడపడం ప్రమాదకరమని, చట్టరిత్యానేరంఅని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూఖచ్చితంగాట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. రైల్వే స్టేషన్ అనౌన్స్మెంట్ ద్వారా ప్రయాణికులను జాగృతి చేశారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అభిరామ్,ఎస్ఐ,ఆర్‌పిఎఫ్, సి.విశ్వ నాధ్, పారా లీగల్ వాలంటీర్లు, కె. పెద్దిరాజు,జె.పాండవులు,వైవెంకటేశ్వరరావు,పాలూరిశ్రీనివాస్, పి.ప్రశాంతి, వసంత రాయుడు,జిల్లాన్యాయ సేవాధికార సంస్థ, రాజమహేంద్రవరం సిబ్బంది,పారాలీగల్ వాలంటీర్లు, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామర్లకోటలో ఆటో చోరీ



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా సామర్లకోట పట్టణ పరిధి జగ్గంగారిపేటలో వెంకట శివ సత్యనారాయణ అనే యువకుడికి చెందిన ఏపి 05 టిఏ 6968 నెంబర్ గల ఆటోను గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఆటోను తీసుకెళ్తున్న సమయంలో ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాలో ఆటో చోరీ వీడియో రికార్డ్ అయ్యింది. ఆటో చోరీ పై సామర్లకోట పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు సిసిఎస్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### సోషల్ మీడియా ట్రోలింగ్‌కు వ్యక్తి ఆత్మహత్య



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** వేట్లపాలెం గ్రామానికి చెందిన వైసిపి వార్డు మెంబర్ బొబ్బిలి వీర వెంకట సత్యనారాయణ (35) శుక్రవారం తెల్లవారుజామున ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోషల్ మీడియాలో మృతుడు వీర వెంకట సత్యనారాయణ పై వేట్లపాలెం గ్రామంలోని టిడిపి, జనసేన పార్టీలకు చెందిన పలువురు ఇటీవల సోషల్ మీడియాలో బెదిరింపులకు పాల్పడుతూ అసభ్యకరమైన పోస్టులను పెట్టడంతో మనస్థాపానికి గురై వీరాబాబు ఆత్మహత్యకి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు,స్నేహితులు స్థానికులు పేర్కొన్నారు. వీర సత్యనారాయణ మృతికి సంబంధించి సామర్లకోట పెద్దాపురం డి.ఎస్.పి కె లతా కుమారి, క్రైమ్ సిఐ అంకబాబు, ఎస్సై మౌనిక వేట్లపాలెం గ్రామం చేరుకుని పోలీసు సిబ్బందితో కలసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం పెద్దాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

### పెరవలి పశువైద్యశాల వద్ద గ్రావెల్ వేయటంపై రైతుల హర్షం



పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి గ్రామంలో పశువైద్యశాల వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గోతల మయమై బురదతో నిండి పాడి రైతులకు ఆసుపత్రిలోకి వెళ్లడానికి అసౌకర్యంగా ఉండటం గమనించిన పెరవలి పంచాయతీ కార్యదర్శి ఆకుల లక్ష్మీనారాయణ జూలై 26వ తేదీ శుక్రవారం నల్ల కంకర గ్రావెల్ తో వర్షాలకు ఏర్పడిన గోతులను పూడ్చి పశువైద్యశాలకు వెళ్లే దారిని నల్ల కంకర గ్రావలతో వేయటం పట్ల ఆసుపత్రికి పశువులను తీసుకువచ్చే పాడి రైతులందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో పెరవలి గ్రామపంచాయతీలో ఎక్కడికక్కడ ఉన్న చెత్తను శుభ్రం చేయడం గ్రామంలో తిరుగుతున్న పందులను పట్టి బంధించి వేరే చోటికి తరలించడం వంటి చర్యలతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పెరవలి పంచాయతీ సర్పంచ్ గంగోలు సీతమ్మ జోసెఫ్ మరియు పంచాయతీ సిబ్బందిని అభినందిస్తున్నారు.

### కొబ్బరి మొక్కల రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తులు

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** స్థానిక డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రంలో స్పాట్ రిజిస్ట్రేషన్ ద్వారా కొబ్బరి మొక్కలకు అవసరమైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర అధిపతి డాక్టర్ ఎన్.బి.వి.చలపతిరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. కొబ్బరి మొక్కల రిజిస్ట్రేషనుకు వచ్చేవారు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్ నకళ్లను తీసుకురావాలన్నారు. పరిశోధన కేంద్రం పని వేళల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రైతులకు తెలిపారు.

## నూతన ఇసుక విధానంపై రాష్ట్ర గనులశాఖ ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్



కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన నూతన ఇసుక విధానంపై శుక్రవారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర గనులశాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్..జిల్లా మైనింగ్ అధికారులతో కలిసి హాజరైయ్యారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన నూతన ఇసుక విధానానికి సంబంధించి జిల్లాల్లో ఇసుక కార్యకలాపాలు, ఇసుక తరలింపుకు వివిధ వాహనాలకు ధరలు నిర్ణయం, కొత్త ఇసుక రీచులు గుర్తింపు, డిమాండ్‌కు అనుగుణంగా ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచడం, డీ-సెల్టేషన్, స్టాక్ పాయింట్లు, నూతన ఇసుక విధానం పటిష్ట అమలుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక వంటి అంశాలపై గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా..జిల్లా కలెక్టర్లతో చర్చించారు. వీడియోకన్ఫరెన్స్ లో జిల్లా అసిస్టెంట్ జియాలజిస్ట్ సీ.హెచ్.సురేష్ కుమార్ రెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర పాలిటెక్నిక్‌లో డిప్లొమా కోర్సుల స్పాట్ అడ్మిషన్స్-2024 కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్ర పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం డిప్లొమా కోర్సులలో మిగిలిన సీట్లకు ఈ నెల 31న నిర్వహించనున్న స్పాట్ అడ్మిషన్ కొరకు ధరకాస్తులు ఆహ్వానిస్తునట్లు, ఆంధ్ర పాలిటెక్నిక్ కళాశాల, కాకినాడ ప్రధానాచార్యులు ఎన్.జనార్ధనరావు ప్రకటనలో తెలిపారు. పోలిసెట్ 2024 మరియు పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారి నుండి 31వ తేదీ బుధవారం ఉ. 10.00 గం. వరుకు ధరఖాస్తులు స్వీకరించబడతాయని, ఉ.11.00 గం. నుండి అడ్మిషన్స్ నిర్వహిస్తామని చెప్పారు. ముందుగా తమ పోలిసెట్ -2024 ర్యాంక్ కార్డ్, హాల్ టికెట్, 4 నుండి 10 వరుకు స్టడీ సర్టిఫికట్, 10 పాస్ సర్టిఫికట్, టిసి, కుల దృవీకరణ సర్టిఫికట్ల యొక్క జిరాక్స్ కాపీ లను జతపరిచి కళాశాలనందు లభించు ధరకాస్తు నందు పూరించి అందజేయాలని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ రోజున తమ ఒరిజినల్ సర్టిఫికట్స్ మరియు దిగువన తెలిపిన ఫీజుల తో 31-07-2024 బుధవారం ఉ. 10.00 గం. వరుకు ధరఖాస్తులు సమర్పించినవారు హాజరుకావాలని తెలిపారు.
రిజిస్ట్రేషన్ ఫీజు వివరాలు తెలియజేస్తూ, ఓసీ/బీసీ అభ్యర్థులకు ఏపి పోలిసెట్-2024 క్వాలిఫైడ్ అభ్యర్థులకు రూ. 700/- మరియు ఏపి పోలిసెట్-2020 క్వాలిఫైడ్ కాని అభ్యర్థులకు రూ.1100/- ఉంటుందని, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ఏపి పోలిసెట్-2020 క్వాలిఫైడ్ అభ్యర్థులకు రూ.250/- మరియు ఏపి పోలిసెట్-2020 క్వాలిఫైడ్ కాని అభ్యర్థులకు రూ.350/- ఉంటుందన్నారు. స్పాట్ అడ్మిషన్‌లో సీట్ వచ్చిన ప్రతి వారు తప్పనిసరిగా కాలేజ్ ఫీజు రూ.4700/- మొదటి సంవత్సరమునకు (31-07-2024న) చెల్లించ వలెనని, ఆపై 2 & 3 సంవత్సరములయందు రూ.4150/- విధిగా చెల్లించవలెనన్నారు. గవర్నమెంట్ వారు ఏ విధమైన ఫీజులు చెల్లించరు అని తెలియజేశారు.

## ఖండవల్లి, ముక్కామల గ్రామాల్లో ఉచిత సమీకృత పశుదాణా పంపిణీ





**- ముఖ్య అతిథులుగా డిడి డాక్టర్ రాధాకృష్ణ, ఏడి డాక్టర్ రుషి ప్రసాద్**

**పెరవలి, మేజర్ న్యూస్ :** ఇటీవల వచ్చిన తుఫాను వర్షాలు గోదావరికి స్వల్పంగా వచ్చిన వరద కారణంగా పెరవలి మండలం లో అధిక తీవ్రత ముప్పు కలిగిన గ్రామాలు ఖండవల్లి, ముక్కామలలో పశుగ్రాసం నష్టం జరిగింది. దీనిపై స్పందించిన తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశాల మేరకు జూలై 26వ తేదీ శుక్రవారం ఈ రెండు గ్రామాల్లో రైతులకు 25 మెట్రిక్ టన్నుల ఉచిత సమీకృత దాన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 440 మంది రైతులకు ఉచిత దాన పంపిణీ చేస్తామని ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించామని కొవ్వూరు ఉపసంచాలకులు డాక్టర్ రాధాకృష్ణ తెలియజేశారు. ఈ శిబిరంలో 200 పశువులకు టీకాలు 40 పశువులకు వైద్యం చేస్తామని ఆయన అన్నారు ఖండవల్లి గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఖండవల్లి పశువైద్యరాలు డాక్టర్ సల్మా సిబ్బంది శేఖర్, భవాని, సత్యవాణి, గ్రామ సర్పంచ్ పులిదిండి నాగరాజు, ఉపసర్పంచ్ అతికాల కృష్ణమ్మ, డీసీఎంఎస్ మాజీ అధ్యక్షులు భూపతి రాజు రవివర్మ, ఇతర ప్రజాప్రతినిధులు ఎంపీటీసీలు రైతులు పాల్గొన్నారు. ముక్కామల గ్రామంలో జరిగిన ఈ ఉచిత దాన పంపిణీ కార్యక్రమంలో వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రాధాకృష్ణ ఏడి డాక్టర్ రిషి ప్రసాద్ పెరవలి పశు వైద్యాధికారి డాక్టర్ వానపల్లి చరణ్ ఫణీంద్ర డాక్టర్ సల్మా జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సోమేశ్వరి వి ఎల్ వో రమేష్ సిబ్బంది శిరీష ముక్కామల సర్పంచ్ కేతా త్రిమూర్తులు తెదేపా గ్రామ అధ్యక్షుడు నల్ల సురేంద్ర జనసేన గ్రామ అధ్యక్షుడు రేలంగి రాజేష్ డాక్టర్ నాయకులు ప్రజాప్రతినిధులు పాడి రైతులు పాల్గొన్నారు.

## విషజ్వరాలు రాకుండా ప్రతి ఒక్కరు జ్రాగతలు తీసుకోవాలి

**- తహసీల్దారు హుస్సేన్**



**పి.గన్నవరం,మేజర్‌న్యూస్ :** అంబటివారిపాలెం అంగన్వాడి కేంద్రంలో మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోరుకొండ జాన్ ఆధ్వర్యంలో స్వచ్ఛబారత్ ప్లాస్టిక్ వల్ల వచ్చే అనర్థాలపై విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి, మండల స్త్రీ సంక్షేమ శాఖ సిడిపిఓ వెంకటేశ్వరి పాల్గొని పిల్లలు యొక్క తల్లులు తీసుకొనే జాగ్రత్తలపై అవగాహనా కల్పించారు. గ్రామ స్థాయిలోనే ఆరోగ్య సూత్రాలు పాటించాలనిఆకు కూరలు కాయకూరలు వలన రక్త రక్తహీనత లేకుండాఆరోగ్యం బాగుంటుందని సిడిపిఓ వెంకటేశ్వరి తెలియజేశారు. ఎంపీడీవో త్రీసూలపాణి మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారణ కొరకు ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులను వాడాలని ఇంటివద్ద కుళాయి వద్ద వ్యర్థ పదార్థాలు వేయకుండా జాగ్రత్తలు తప్పనిసరి తీసుకోవాలని తెలియజేసారు. తహసీల్దారు హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వ అందించే పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మహిళలు పొదుపు వలన కుటుంబానికి ఎంతో మేలని తెలియజేసారు. అనంతరం స్వచ్ఛ బారత్ అందరూ పాటించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి పిల్లలుకు మమత స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు కోరుకొండ జాన్ సమకూర్చిన పలకలు విద్యార్థులకు అందించి అక్షరాలు దిద్దించారు కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ ఆశా వర్కర్లు గ్రామస్తులు మహిళలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లాకులవారిపాలెం గ్రామాలలో నేడు మధ్యాహ్నం వరకు విద్యుత్ అంతరాయం

**పెరవలి, మేజర్ న్యూస్ :** నల్లాకులవారిపాలెం పెరవలి గ్రామాలలోవిద్యుత్ వినియోగదారులకు జూలై 27వ తేదీ శనివారం పెరవలి ఫీడెర్ మరమ్మతులు మరియు విద్యుత్ లైన్ల మీద చెట్ల కొమ్మలను తొలగింపు నిమిత్తం ఉదయం 08.00 గంటలనుండి మధ్యాహ్నం 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా బి. వీరభద్ర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఆపరేషన్ నిడదవోలు వారు కోరారు.

# రూపులమ్మ అమ్మవారికి ఘనంగా సారే..



ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : గ్రామదేవత రూపులమ్మ అమ్మవారికి సారే అందించడం పూర్వజన్మ సుకృతమని జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మడి వెంకటరావు భక్తి భావం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆషాడ మాసం సందర్భంగా గ్రామ దేవత రూపులమ్మకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చీర సారే అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పైన ఉందన్నారు. ఇలవేల్పుగా కొలుచుకునే రూపులమ్మ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే కోరిన కోర్కెలు ఫలించి సుఖసంతోషాలు ప్రాప్తిస్తాయన్నారు. అమ్మవారికి చేరాసారే పంపిణీలో భాగస్వామ్యం కల్పించిన విశ్వహిందూ పరిషత్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలమండ దుర్గాప్రసాద్, కటకం కిరీటి, విశ్వహిందూ పరిషత్ మహిళలు భాజపా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సీరియసారేలు సమర్పించారు.

# విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ అందజేత



అల్లవరం, మేజర్ న్యూస్ : స్థానిక మండల పరిషత్ అధ్యక్షులు యిళ్ళ శేషగిరిరావు, జెడ్పీటీసీ సభ్యులు కొనుకు గౌతమి మహేష్, సర్పంచ్ బి.బాలవేణి, ఎంపిటిసి సభ్యులు ఎన్.మౌనిక, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ గెద్దాడ శ్రీనివాసరావు, బండిగుప్తాపు పాండురంగ, నడింపల్లి సూరిబాబు రాజు, గ్రామ తెలుగుదేశం నాయకులు శ్రీరాం, ఇతర గ్రామపెద్దలు చేతులు మీదుగా శుక్రవారం విద్యార్థులకు స్టూడెంట్ కిట్‌లను అందించినారు. ఈ సందర్భంగా ఐఐఐటి సీటు (ఒంగోలు క్యాంపస్) సాధించిన పాఠశాల విద్యార్థిని కడలి దివ్య తేజశ్రీ ని దుశ్శాలువాతో సత్కరించి ప్రజా ప్రతినిధులు, పెద్దలు అభినందనలు తెలియజేశారు.

# జిల్లాలో రోగనిరోధక టీకాల లక్ష్యసాధన నూరుశాతం జరగాలి

**– ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను మెరుగుపరచాలి**
**– కలెక్టర్ ప్రశాంతి**

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో రోగనిరోధక టీకాల లక్ష్యసాధన క్షేత్ర స్థాయిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో వైద్య ఆరోగ్యశాఖద్వారాజిల్లాలోఅమలు జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో రోగనిరోధక శక్తిని పెంచే టీకాలు నిర్దేశించిన వయసుగల పిల్లలందరికీ క్రమం తప్పకుండా వేయాల్సి ఉందన్నారు. తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లాలో గర్భిణీ స్త్రీల వివరాలను నమోదు చేసి ప్రసవాలు జరిగే ఆసుపత్రుల వారీగా మ్యాపింగ్ కోసం నిర్దేశించాల్సి ఉందన్నారు. జిల్లాలో ఆరోగ్య సేవలు మెరుగుపరచడం ద్వారా ఆరోగ్యవంతమైన తల్లి బిడ్డల సంరక్షణ




లక్ష్యంగా వైద్య సేవల నిర్వహణా సామర్థ్యం ఉండాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలసంఖ్యనుమెరుగుపరిచేవిధంగాచర్యలు చేపట్టాలన్నారు. పీహెచ్సీల వారి నెలకు 5 ప్రసవాలు జరిగే విధంగా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలో ఫ్యామిలీ డాక్టర్‌ఫిజీషియన్ కాన్సెప్ట్‌ద్వారా వైద్య సేవలు సమర్థవంతంగా అమలు అయ్యేలా చూడాలన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య ఆసుపత్రుల్లో నీరు , విద్యుత్ సౌకర్యం కల్పించి వాటినీ వెంటనే వినియోగం తీసుకుని రావాలని ఆదేశించారు. జిల్లాలో మాతృ శిశు మరణాలు జరగకుండా చూడాలనిఈఅంశంపై తరచు సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. జననీ సురక్ష , మాతృశ్రీ వందనం పథకాలకు సంబంధించి పోస్టల్ ఎకౌంటును ప్రారంభించి పథకాల లక్ష్యాలను అర్హులందరికీఅందేలా చూడాలన్నారు. ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు, సిరప్‌ల వివరాలను ఈ ఔషధీ యాప్ నందు నమోదు చేయాలన్నారు. చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు హిమోగ్లోబిన్ శాతం పెరిగే ఇమునైజేషన్ టీకాలు వేయాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కే. వెంకటేశ్వరరావు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓలు డా.జె. సంధ్య, డా.ఎం.శ్రీ హరిబాబు, డిఐ ఓ డా. రాజకుమారి, డిపిహెచ్‌ఎన్‌లు డా.జి.వసంత లక్ష్మి, డా.అభిషేక్ రెడ్డి, డిస్ ఓ డా. రాజు తదితరులు పాల్గొన్నారు.

## సెర్ఫ్ సీఈఓను మర్యాదపూర్వకంగా కలిసిన బి.ఎన్ రాజు



**పిఠాపురం మేజర్ న్యూస్ :** మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు, పిఠాపురం జనసేన నాయకులు బిఎన్ రాజు ఐఏఎస్ అధికారి సెర్ఫ్ సీఈవో వీర పాండ్యన్‌ను విజయవాడలో గల ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. పలు రకాల అంశాలపై ఆయనతో చర్చించినట్టు బి.ఎన్ రాజు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాల మహానాడు రాష్ట్ర సెక్రటరీ ఎం.వేంకటేశ్వరరావు, జనసేన యూత్ కన్వీనర్ పి.అజేకు కుమార్ పాల్గొన్నారు.

## ఆశీల పాటలో పాల్గొన్న పాటదారులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం తొలి తిరుపతి గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి, ఇన్‌చార్జి ఇఓ & పిఆర్డీ బి.వి.వి.రమణ ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీకి సంబంధించి దుకాణాలు, పార్కింగ్‌ల నిమిత్తం వేలంపాటలు నిర్వహించారు. దీనిలో భాగంగా పార్కింగ్ నిమిత్తం రూ.5,57,000/- లకు బేతినీడి శ్రీనివాసరావు పాట కైవసం చేసుకున్నారని, అలాగే దుకాణాలకు నల్లల ఆదివెంకటరమణ రూ.1,75,000/- లకు పాట కైవసం చేసుకున్నారని, ఇన్‌చార్జి ఇఓ & పిఆర్డీ బి.వి.వి.రమణ తెలిపారు. ఈ వేలం పాటలో గ్రామ ప్రజలు, పాటదారులు, పంచాయతీ సెక్రటరీ భార్గవ్, సచివాలయ సిబ్బంది గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలలో శుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా పంచాయతీ అధికారిణి భారతి సౌజన్య మరియు డిఎల్‌పిఓ ఎం.బాలామణి, ఎంపిడిఓ ఎం.ఉషారాణి ఆదేశాల మేరకు పెద్దాపురం మండలంలో ఆనూరు గ్రామంలో పంచాయతీ సెక్రటరీ శ్యామలాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛత వారోత్సవాలలో భాగంగా గ్రామాలలో స్వచ్ఛ వారోత్సవాలు నిర్వహించారు.దీనిలో భాగంగా పంచాయతీ, కరెంటు ఆఫీసు ఆవరణలో తుప్పలను, పిచ్చి మొక్కలను శుభ్రపరచడం జరిగింది. అనంతరం ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. పాఠశాలఆవరణలోవిద్యార్థులకుస్వచ్ఛ వారోత్సవాలపై అవగాహన కల్పించి, పరిసరాల పరిశుభ్రతపై వివరించారు. గ్రామంలో పలు వీధులలో డ్రైన్లలో పూడికతీత, బ్లీచింగ్ చల్లి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది నరసింహమూర్తి, శానిటేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.

## వరదల సమయంలో విద్యుత్ సేవలు మరువలేనివి



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం మండలంలో గత వారం రోజులుగా వరదలు ఉధృతస్థాయిలో ప్రవహించినప్పటికీ ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తూ ప్రజల మన్నులు పొందుతున్న విద్యుత్ శాఖ లో లెవెల్ కరెంటు స్తంభాల స్థానంలో ఎత్తైన స్తంభాలు ఏర్పాటు చేసి ప్రజలకు వెలుతురు అందే విధంగా చర్యలు తీసుకోవడ గొప్ప విషయంగా చెప్పొచ్చు. ప్రతి రోజు వర్షం కురుస్తున్నప్పటికీ వర్షం లెక్కచేయకుండా సిబ్బంది తన కర్తవ్యాన్ని నెరవేర్చటం విశేషం ఈ కార్యక్రమంలో చింతూర్ డి ఈ మలాని పరుశురాముడు వెంకట్ మల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కడుపునొప్పి తాళ్ల లేక పురుగుల ముందు సేవించి యువకుడు మృతి



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని రాజవొమ్మంగి గ్రామానికి చెందిన మరి చెట్ల ప్రసాద్(30) కడుపునొప్పి తో బాధపడుతూ పురుగుల మందు సేవించి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రసాద్ బ్రతుకుతెరువు నిమిత్తం గుంటూరు జిల్లా ఇటుక బట్టీలో ట్రాక్టర్ డ్రైవర్గా పనిచేయుటకు వెళ్లడం జరిగింది. ప్రసాద్ ఈనెల 24న తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతూ భరించలేక పురుగుల మందు సేవించడం తో తోటి పనివారు గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా వైద్యం పొందుతూ శుక్రవారం తెల్లవారు 2,30 గంటలకు ప్రసాద్ మృతి చెందినట్లు తెలిపారు. మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, పార్టీ సీనియర్ నేత దంతులూరి శివ రామచంద్రరాజు ద్వారా సమాచారం అందుకున్న స్థానిక ఎమ్మెల్యేమిరియాల శిరీష భర్త విజయ్ భాస్కర్ హుటాహుటిన ప్రసాద్ మృతదేహానికి పీఎం నిర్వహించేలా చర్యలు చేపట్టి మృతదేహాన్ని స్వగ్రామం రాజవొమ్మంగి తరలించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన ప్రసాద్ కు ఎనిమిదేళ్ల క్రితం వివాహం కాగా భార్య, ముగ్గురు ఆడపిల్లలు కలరు. ప్రసాద్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదన గ్రామస్తులను కలిచి వేసింది

## వరద బాధితులకు నేను ఉన్నానని భరోసా ఇచ్చిన జమాల్ ఖాన్



కూనవరం, మేజర్ న్యూస్ : వరదనీరు వడ్డిగూడెం గ్రామాన్ని చుట్టూ ముట్టి భయంకరంగా మారటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకొన్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ శుక్రవారం వీఆర్ పురం మండలం చేరుకొని అక్కడి నుండి మర పడవలపై అతనితో పాటు టి.డి.పి నాయకులు ఒద్దిగూడెం చేరుకొన్నారు.ఒక పక్క ఉగ్రరూపంలో ఉన్న గోదావరి మరో పక్క వరద నీరు గ్రామాన్ని చుట్టూ ముట్టిన తీరును చూసి జమాల్ ఖాన్ బాధితులకు నేను ఉన్నాను అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. అధికారులు సూచనలు పాటించాలని ఎగువన ఉన్న దొంకరాయి. సీలేరు. చిత్రకొండ వంటి రిజర్వాయరులు ఉన్న కారణ%శీ%గా ఏ సమయంలోనైన వరద పెరగా వచ్చాని ప్రమాదాన్ని అందరూ దృష్టి లో ఉంచుకొని అధికారులకు సహకరించాలని కోరారు. గ్రామస్తులు మాట్లాడుతూ మాకు నిత్యావసర వస్తువులు మాత్రమే కాకుండా దోమతెరలు.మందులు శాశ్వత గృహనిర్మాణం, పరిహారం అందించాలని ప్రజలు ఏకరువు పెట్టారు.దీనికి సమాధానంగా జమాల్ ఖాన్ మాట్లాడుతూ తప్పకుండా ప్రభుత్వం తో ఈ విషయం మీరుపడుతున్న ఇబ్బందులు తెలియజేసి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.అనంతరం యేటపక సిఐ.రామారావు మాట్లాడుతూ జే.కే. సి టి ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రజలకు ఎంతో సేవలను అందిస్తున్నారని ఆయనలో ఆ సేవగుణం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వి ఆర్ పురం ఎస్సై నాగరాజు, ఏఎస్ఐ రాధాకృష్ణ, మరియు తెలుగుదేశం నాయకులు మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, కోట్ల రాజు, అరెవి.సీతారాం, ముత్యాల సత్యనారాయణ, జెకె ట్టి ట్రస్ట్ సభ్యులు ఇంతియాజ్ రియాజ్ రమణయ్య, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిషేధం, ర్యాగింగ్ నిషేధ చట్టం 1997పై న్యాయ విజ్ఞాన సదస్సు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** శుక్రవారం ఉదయం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రకాష్ బాబు రాజమహేంద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి(ఆర్.ఐ.ఇ.టి) ఇంజనీరింగ్ కళాశాలలో "మాదక ద్రవ్యాల నిషేధం" మరియు "ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిషేధ చట్టం, 1997" పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రకాష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. చెడు స్నేహాల వల్ల కానీ, పరిస్థితుల కారణంగా కానీ మాదక ద్రవ్యాల ఉచ్చులో పడకూడదని, తాత్కాలిక ఆనందం కోసం వీటిని సేవించడం వల్ల అనేక రుగ్మతలకు గురవుతారని వివరించారు. "ఎన్.డి.పి.ఎస్. యాక్ట్, 1985" పై అవగాహన కల్పిస్తూ మాదక ద్రవ్యాలను కలిగి ఉండడం, సేవించడం, సరఫరా చేయడం, తయారీ, క్రయ–విక్రయాలూ... అన్నీ క్రిమినల్ నేరాలుగా పరిగణించడం జరుగుతుందని పేర్కొన్నారు. అటువంటి ఘటనకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఇటువంటి నేరాలలో పట్టుబడితే వారి భవిష్యత్తు దెబ్బతింటుందని, కాబట్టి అందరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడిన వారు స్వయంగా సహాయం కోసం ముందుకు వస్తే వారిపై ఎటువంటి నేర విచారణ ఉండదని, వారి వ్యసనముక్తి కోసం ఉచిత వైద్య సహాయం అందించబడుతుందని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ "నల్సా మాదక ద్రవ్యాల బాధితులకు న్యాయ సేవలు మరియు మాదక ద్రవ్యాల నిషేధం, 2015" పథకం ద్వారా అందిస్తున్న సేవల గురించి వివరించారు. విద్యార్థులు ర్యాగింగ్ వంటి అనైతిక చర్యలకు పాల్పడరాదని, ర్యాగింగ్ కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునే హక్కు కళాశాల యాజమాన్యానికి ఉంటుందన్నారు.

అలా చర్యలు తీసుకోని పక్షంలో చట్టం పరిధిలో వారి పైన కూడా చర్యలు తీసుకుంటుందని అవగాహన కల్పించారు. ర్యాగింగ్ కేసులో నేరం రుజువు అయ్యి 6 నెలలకన్నా ఎక్కువ కాలం శిక్షపడిన వారు కళాశాల నుండి డీబార్ చెయ్యబడతారని, మరే ఇతర విద్యా సంస్థలోను అడ్మిషన్ లభించదని తెలిపారు. ఈ సదస్సులో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్.ఐ వై. దుర్గా ప్రసాద్ , కళాశాల ప్రిన్సిపల్ డా. బి. సుధీర్ , కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్) ప్రొఫెసర్ డా. ఆర్. రాంబాబు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆభరణాలు చోరీ నిందితుడు అరెస్ట్



పెదపూడి, మేజర్ న్యూస్ : పెదపూడి మండలం గొల్లల మామిడాడలో ఈనెల 5వతేదిన ఆలయంలో జరిగిన చోరీ సంఘటనలో నిందితుడ్ని అరెస్ట్ చేసి చోరి గురైన వెండి ఆభరణాలు రికవరీ చేసామని కాకినాడ డిఎస్పీ కె. హనుమంతరావు తెలిపారు. పెదపూడి పోలీస్టేషన్లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ హనుమంతరావు మాట్లాడుతూ జి.మామిడాడ గ్రామ శివారు సూర్యనారాయణపురంలో గల శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో అర్ధరాత్రి చోరీ జరిగింది. ఈ చోరిలో సుమారు 14కేజీల వెండి ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. దీనిపై అప్పటి ఎస్సై శోభన్ కుమార్ కేసు నమోదు చేశారు. దీనిపై తక్షణమే జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలపై సంఘటనలో సీసీ కెమెరా, క్లూస్టమ్, వేలు ముద్రలు, డాగ్ స్కేడ్ మొదలగు వాటితో నిందితున్ని గుర్తించారు. సికింద్రాబాద్ తుకారం గేట్ వద్ద ఉండే అమిగోతు రాములు నాయక్ ను కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం బ్రిడ్జ్ వద్ద గురువారం అదుపులోకి తీసుకుని విచారించాన్నారు. అతని వద్దనుంచి 14 కేజిల వెండి ఆభరణాలు కవచాలు, హూండీ, ఉత్సవ విగ్రహాల మంగళసూత్రాలు మొదలగునవి రికవరీ చేసి అరెస్ట్ చేసి కోర్టుకు తరలించామన్నారు. నిందితుడుపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 15 పోలీస్టేషన్లో కేసులు నమోదయ్యాయన్నారు. నిందితుడు పలుసార్లు జైలుకు వెళ్లి వచ్చాడన్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడిన నిందితుడు దేవుని ఆలయాల్లో తాళాలు పగలు గొట్టి బంగారం, వెండి ఆభరణాలు చోరీలు చేయడమే. ఉద్దేశ్యమన్నారు. ఈ కేసులో త్వరగా నిందితున్ని పట్టుకోడానికి కృషి చేసిన పోలీసులకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేక అభినందనలు తెలిపారన్నారు. అలాగే దేవాలయాల్లో సీసీ కెమెరాలు లేకపోతే వెంటనే వేయించుకోవాలన్నారు. ఎవరైన ఊరు వెళితే వారి ఇంటివద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేసేకునే ఎలాచ్ఎన్ఎ పోలీసులను సంప్రదించి ఏర్పాటు చేసుకోవాలన్నారు. గంజాయి నిర్మాలనపై ప్రత్యేక బృంధం ఏర్పాటు చేశామన్నారు. గంజాయి తాగే ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేశామన్నారు. కచ్చితంగా గంజాయి నిర్మూలనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కాకినాడ రూరల్ సీఐ ఎ సన్యాసిరావు. క్రైమ్ సీఐ వై. చిట్టిబాబు. ఇన్చార్జి ఎస్సై రామకృష్ణ, ఏఎస్సై వి.శ్రీనివాసు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మండల స్థాయి అధికారులతో ఎమ్మెల్యే శిరీష దేవి రివ్యూ సమావేశం

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు మండల స్థాయి అధికారులతో రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యులు మిరియాల శిరీష దేవి రివ్యూ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో యాదగిరి ఈశ్వరరావు తెలిపారు. ఈ సమావేశానికి అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో హాజరు కావాలని ఎంపీడీవో అధికారులను ఆదేశించారు.

## దీపావళి బాణసంచా వేలం

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** పేలుడు పదార్థాల (ఎక్స్ ప్లోజివ్స్) చట్టం ప్రకారం స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్న దీపావళి బాణాసంచా ను కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఈ నెల 29న వేలం వేస్తున్నట్లు ఎస్ఐ కె.చిరంజీవి తెలిపారు. అమలాపురం ఏజెఎఫ్‌సిఎం కోర్టు ఉత్తర్వుల ప్రకారం, మాచవరం గ్రామం పండువారిపేట సమీపంలో ఉన్న ఖాళీ స్థలం నందు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎస్ఐ చెప్పారు. పేలుడు పదార్థాల లైసెన్స్ కలిగిన ఉన్న వ్యక్తులు వేలం పాటకు హాజరు కావాలని ఎస్ఐ చిరంజీవి కోరుతున్నారు.

## వి.శ్రీదేవికి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు వి.శ్రీదేవి సిద్ధాంత వ్యాసం "ది రోల్ ఆఫ్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ ఇన్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఇన్ ఇండియా : ఏ కేస్ స్టడీ ఆఫ్ ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్–ఆంధ్రప్రదేశ్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కామర్స్ విభాగంలో లభించినది. వి.శ్రీదేవి తన సిద్ధాంత వ్యాసాన్ని యానాంలోని డాక్టర్ ఎస్ఆర్‌కె ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.యోగిందర్ సింగ్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## పారిశుధ్యం, త్రాగునీటి సరఫరాపై దృష్టి పెట్టండి- ఎంపిడిఓ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు ఎంపిడిఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు కారణంగా గ్రామాల్లో పంచాయతీరాజ్ ఆస్తులకు వాటిల్లిన నష్టంపై నివేదిక ఇవ్వాలన్నారు. గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టి మురుగు కాలువలు లో ఆయిల్ బాల్స్ వేయడం, ఫ్యాగింగ్ , దోమల మందు స్ప్రే చేయడం, చెత్త కుప్పలు తొలగింపు, త్రాగునీటి ట్యాంక్‌లు, సంప్‌లు శుభ్రం చేయడం వంటివి చేయాలని ఆదేశించారు. ఆగస్టు 1న పెన్షన్లు పంపిణీకి సమాయత్తం కావాలని, ఇంటి వద్దే లబ్ధిదారులకు పెన్షన్లు సచివాలయం సిబ్బంది ద్వారా పంపిణీ చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్,ఏఓబి.లక్ష్మణరావు,ఈఓఆర్డీ ఎన్.వి.సత్యనారాయణ, కార్యదర్శులు రాజ్ మోహన్, సత్యనారయణ, శ్రీనివాస్, రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వరద ముంపుకు గురయిన బోడసకుర్రు, పల్లిపాలెం సందర్శించి దోమల నివారణకు ఆయిల్ బాల్స్ నిలువ నీటిలో వేయించడం జరిగింది.

## విద్యుత్ షాక్‌తో తాపీమేస్త్రీ మృతి



**పెదపూడి, మేజర్ న్యూస్ :** పెదపూడి మండలం గొల్లల మామిడాడలో ఒక ఇంటిపై తాపీపనిచేస్తున్న ఒక వ్యక్తికి ప్రమాదవ శాత్తు విద్యుత్ వైర్ తగిలి మృతి చెందాడు. ఇన్చార్జి ఎస్సై టి.రామకృష్ణ శుక్రవారం తెలిపిన వివరాలు ప్రకారం జి.మామిడాడ గ్రామానికి కట్టా శ్రీను అనే వ్యక్తి ఇంటిపై పిట్టగోడను ఇదే గ్రామానికి చెందిన దెయ్యాల అప్పారావు (48), మరో వ్యక్తి వాసపు శ్రీనివాసు నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో అప్పారావు ఇనుప ఊసను వంచుతుండగా ప్రమాదవశాత్తు సమీపంలోని విద్యుత్ స్తంభానికి ఉన్న వైరు తగిలి విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. వాసపు శ్రీనివాసు చేతికి గాయాలయ్యాయి. మృతుడు అప్పారావుకు భార్య, కుమార్తె, కొడుకు ఉన్నారు. శ్రీనివాసు పిర్యాదుపై కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం అలవర్చుకోవాలి

**– ఎంఈఓ షేక్ నూర్జాన్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అందరూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అలవర్చుకోవాలని పెరవలి మండల విద్యాశాఖ అధికారి షేక్ నూర్జాన్ అన్నారు. జూలై 26వ తేదీ శుక్రవారం పెరవలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షా సప్తాహ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ టెక్నాలజీ నైపుణ్యాభివృద్ధిల గురించి ఆయన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో గల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మంచి కోర్సులను చదవాలని దైనందిత జీవితంలో భాగమైపోతున్న డిజిటల్ టెక్నాలజీలో పట్టు సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రసంగికులుగా విచ్చేసిన స్థానిక స్థానిక ఎస్విఎంఐటిఐ టీచర్ ఎం సురేష్ నైపుణ్యాభివృద్ధి కోర్సులు గురించి డిజిటల్ టెక్నాలజీ గురించి విద్యార్థులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం డి వి ప్రసాద్ రావు ఉపాధ్యాయులు నాగార్జున, మూర్తి, బాలకృష్ణ, రమణమ్మ, రవికుమార్ మరియు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే తొమ్మిదవ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.